అంబర్‌పేటలో విజయ సంకల్ప యాత్ర నిర్వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, చిత్రంలో మాజీ మంత్రి కృష్ణాయాదవ్, డాక్టర్ గౌతమ్‌రావు తదితరులు

విజయోత్సవంగా విజయ సంకల్పయాత్ర

హైదరాబాద్, మార్చి 2 ప్రభాతవార్త: నరేంద్రమోదీ మరోసారి ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ బిజెపి నిర్వహించిన విజయ సంకల్ప యాత్ర విజయోత్సవంగా సాగింది. శనివారం నారాయణ గూడ వైఎంసీఏ చౌరస్తా నుంచి ప్రారంభమైన ఈ యాత్రలో పాల్గొన్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డికి మహిళలు విజయ తిలకం దిద్ది మంగళ హారతులతో స్వాగతం పలికారు. అడుగడుగునా కిషన్‌రెడ్డికి దారిపోడవునా స్వాగతం పలికిన ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. నారాయణగూడ చౌరస్తా నుంచి ప్రారంభమైన యాత్ర కాచిగూడ, చెప్పల్‌బజార్, టూరిస్ట్ హోటల్, బర్కత్‌పుర చమన్, పీవర్ హాస్పిటల్, నల్లకుంట, గోల్నా క, పటేల్‌నగర్ చౌరస్తా మీదుగా అంబర్‌పేట శ్రీరమణ చౌరస్తాకు చేరుకుంది. కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్, నల్లకుంట కార్పొరేటర్ వై.అమృతల ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల్లో భారీ స్వాగత వేదికలను ఏర్పాటు చేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కిషన్‌రెడ్డి సతీమణి కావ్యాకిషన్‌రెడ్డి, మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్, బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు, పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్‌గౌడ్, బుచ్చిరెడ్డి, అజయ్‌కుమార్, శ్యామ్‌రాజ్, ఎ.సూర్యప్రకాష్‌సింగ్, చిట్టి శ్రీధర్, మాజీ కార్పొరేటర్ అడప చంద్రమౌళి, ఎ.యశ్వంత్, కృష్ణాగౌడ్, అరవింద్,శీర్‌సాగర్ పాల్గొన్నారు.

పాలకులు రాజ్యాంగాన్ని తీసివేయాలనే కుట్ర చేస్తున్నారు

తెలంగాణ జనసమితి అధినేత కోదండరామ్

తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రూపొందించిన డైరీని ఆవిష్కరిస్తున్న కోదండరామ్

చిక్కడపల్లి, మార్చి 2 ప్రభాతవార్త: పాలకులు రాజ్యాంగాన్ని తీసివేయాలనే కుట్ర చేస్తున్నారని తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్ ఆవేదన వ్యక్తంచేవారు. రాజ్యాంగం వల్లనే ప్రతి ఒక్కరు హక్కులు దక్కాయని అంశాన్ని మరిచిపోయారని అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆరెల్లి మోహన్, మాతంగి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ కోదండరామ్ ఆవిష్కరించి ప్రసంగించారు. మనకు ఆత్మగౌరవం దక్కిందే ఈ రాజ్యాంగం వల్ల అని, అలాంటి రాజ్యాంగాన్ని చదవాలని పాలకులు చెప్పాల్సి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మినారాయణ, యూనియన్ ప్రతినిధులు దానయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేందర్, వరప్రసాద్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

బకాయిలు చెల్లించకపోతే సరఫరా చేయలేం

ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న రాంచందర్, శ్రీనివాస్ తదితరులు

హైదరాబాద్,మార్చి 2,ప్రభాతవార్త: ప్రభుత్వం నుంచి తమకు రావాల్సిన బకాయిలు చెల్లించకపోతే ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ఈఎస్ఐ ఆసుపత్రికి సైతం మందులు, చికిత్సలకు ఉపయోగించే వైద్య పరికరాలను సరఫరా చేయలేమని ట్విన్‌సిటీస్ హాస్పిటల్స్ సప్లయర్స్ అసోసియేషన్ స్పష్టం చేసింది. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు రాంచందర్ మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన టెండర్ నోటిఫికేషన్ ద్వారా టెండర్లు పొంది గాంధీ, ఉస్మానియా, నీలోఫర్‌లతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు కార్మికుల కోసం నిర్వహిస్తున్న ఈఎస్ఐసి ఆసుపత్రులకు మందులు, రోగులకు అవసరమైన వైద్యపరికరాలను సరఫరా చేస్తున్నామని తెలిపారు.

కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేస్తాం: సిఎం రేవంత్ రెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెల గద్దర్, మర్రి అమరేందర్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్, మార్చి 2 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన టీపీటీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ వాటర్ బిల్లులు మాఫీ చేయాలని కోరుతూ శనివారం కంటోన్మెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌ఛార్జి డాక్టర్ జి.వి.వెన్నెల గద్దర్, సీనియర్ కాంగ్రెస్ నేత మర్రి అమరేందర్ రెడ్డిలు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. పెండింగ్ వాటర్ బిల్లులు 9.93 బకాయిలు వెంటనే మాఫీ చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.45 కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ నేత మర్రి అమరేందర్ రెడ్డి తెలిపారు.

బిజెపి లోక్‌సభ అభ్యర్థుల

తొలి జాబితా విడుదల

సికింద్రాబాద్‌కు జి.కిషన్‌రెడ్డి

మల్కాజ్‌గిరి నుండి ఈటల రాజేందర్

హైదరాబాద్‌కు మాధవీలత

హైదరాబాద్, మార్చి 2 ప్రభాత వార్త: బిజెపికి చెందిన లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితా విడుదల అయింది. మరికొన్ని రోజుల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనుండటంతో అన్ని పార్టీల కన్నా ముందుగానే బిజెపి జాబితాను విడుదల చేసింది. 195మందితో విడుదలైన ఫస్ట్ లిస్ట్‌లో తెలంగాణలో 9మందికి చోటు కల్పించారు. అందులో సికిం ద్రాబాద్ నుంచి జి.కిషన్‌రెడ్డి, మల్కాజ్‌గిరి నుంచి ఈటెల రాజేందర్, హైదరాబాద్ నుంచి మాధవిలతకు టికెట్ ఖరారు చేసింది ఆపార్టీ అధిష్టానం. కిషన్‌రెడ్డి 1964లో రంగారెడ్డి జిల్లా తిమ్మాపురం గ్రామంలో జన్మించిన కిషన్‌రెడ్డి సాధారణ కార్యకర్తగా పార్టీలో చేరి అంచెలంచెలుగా ఎదిగారు. **మిగతా సిటీ 3వ పేజీలో**

ఈటెల రాజేందర్ ...

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నుంచి గెలుపొందిన ఈటెల రాజేందర్ టిఆర్ఎస్ ఆవిర్భావం నుంచి ఎపార్టీలో ఉన్నారు. 2004 ఎన్నికల్లో కమలాపూర్ నియోజకవర్గం నుంచి పోటీచేసి టిడిపి అభ్యర్థి ముద్దసాని దామోద ర్‌రెడ్డిపై గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యా డు. 2008 ఉప ఎన్నికల్లో రెండోసారి ఎమ్మెల్యే గా గెలిచి వైఎస్ హయాంలో టిఆర్ఎస్ఎల్పీ నేతగా పని చేశారు. అతర్వాత 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా కమలాపూర్ హుజూరాబాద్ నియోజకవర్గంగా మారింది. అప్పుడు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వకుళాభరణం కృష్ణమోహన్‌రావుపై, 2010 ఎన్నికల్లో

ముద్దసాని దామోదర్‌రెడ్డిపై నాల్గొసారి ఎమ్మెల్యేగా గెలిచాడు. అనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్‌రెడ్డిపై గెలిచి కెసిఆర్ తొలిమంత్రి వర్గంలో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. అలాగే 2019లో కెసిఆర్ రెండో మంత్రివర్గంలో వైద్యఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేశారు. ఈటెల రాజేందర్ పై భూకబ్జా ఆరోపణల నేపథ్యంలో 2021 మే 2న ఈటెలను మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేశారు. దీంతో బిజెపిలో చేరాడు. ఆతర్వాత 2021 అక్టోబర్ 7న బిజెపి జాతీయ కార్యనిర్వాహక కమిటీలో ప్రత్యేక ఆహ్వానితుడిగా నియమించబడ్డాడు. అలాగే 2021 అక్టోబర్ 30న జరిగిన హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన ఈటెల ఆ తర్వాత 2023లో జరిగిన సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డిచేతిలో ఓటమిపాలయ్యారు.

ప్రజాపాలనలో సబ్బండ వర్గాలను భాగస్వాములను చేయాలి

ఆత్మగౌరవ సదస్సులో బిసి,ఎస్సీ,ఎస్టీ మైనార్టీల డిమాండ్

సమావేశంలో దాసు సురేష్, రాపోలు ఆనంద భాస్కర్, అజీజ్‌పాషా

హైదరాబాద్, మార్చి 2,ప్రభాతవార్త: ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం అగ్రవర్ణాలకే అవకాశం కల్పిస్తే సామాజిక న్యాయం సాధ్యమెలా అవుతుందని తమ పాలనలో సబ్బండ వర్గాలను భాగస్వామ్యం చేయాలని బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాలు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసి రాజ్యాధికార సమితి అద్యక్షులు దాసు సురేష్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశానికి మాజీ ఎంపిలు, రాపోలు ఆనందభాస్కర్, అజీజ్‌పాషా, ఎంబిసి కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, ధర్మ సమాజ్ వ్యవస్థాపకులు విషారధన్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో దశాబ్దాలుగా వివక్షకు, నిరాదరణకు లోనువుతున్న బిసి అణగారిన వర్గాలు తమ అవకాశాల కోసం నేటికి పోరాడాల్సిన పరిస్థితులే నెలకొన్నాయన్నారు. ప్రజాపాలన పేరుతో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికి ప్రభుత్వ పదవులు, ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించడం దేనికి సంకేమతని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను ప్రజలు గెలిపిస్తే అటువంటి ప్రజాప్రభుత్వంలో బిసి, దళిత గిరిజన మైనార్టీలకు సముచిత ప్రాతినిధ్యం లేకపోవడం అభ్యంతరకరమన్నారు. జాతీయ స్థాయిలో రాహుల్‌గాంధీ సామాజిక న్యాయం గురించి సమాన అవకాశాల గురించి అనేక సమావేశాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్న విషయాన్ని ఈసందర్భంగా గుర్తు చేశారు. గత ప్రభుత్వం 4గురు మంత్రులకు అవకాశం ఇస్తే ఈ ప్రభుత్వం కేవలం రెండు పదవులకే బిసిలను పరిమితం చేయడం బాధా కరన్నారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, దొంత ఆనందం, ఆళ్ల రామకృష్ణ, గాజు యుగేందర్, దానకర్ణచారి పాల్గొన్నారు.

ఎన్నికలను అవినీతి, అక్రమాలకు తావివ్వొద్దు

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న టిడిపి నాయకులు

చిక్కడపల్లి, మార్చి 2 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలను స్వేచ్ఛగా, అవినీతికి ఆస్కారం లేకుండా అక్రమాలకు తావివ్వకుండా జరిగేందుకు చర్యలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు, వికలాంగుల సహకార సంస్థ పూర్వ చైర్మన్ పి.సాయి బాబా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్‌కు విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించి అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన సర్క్యూలర్‌ను అనుసరించి మూడు సంవత్సరాలకుపైగా ప్రభుత్వశాఖ ల్లో ఉన్న అధికారులను వెంటనే బదిలీ చేయాలని ఆదేశాలు జారీ చేసిందని కోరారు. ఈ మేరకు శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు బాల్‌రాజ్‌గౌడ్, నాగునగేశ్, లీగల్‌సెల్ ప్రతినిధి పరుశురామ్, ఎస్.ప్రకాశ్, ఓ.వెంకటేశ్ చౌదరీ, భానుప్రకాశ్, యాదగిరిలతో ప్రతినిధి బృందం వికాస్‌రాజ్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని సమర్పించింది. గత 5 సంవత్సరాలుగా రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శిగా రామకృష్ణారావు, జిహెచ్ఎంసి అదనపు కమిషనర్(ఫైనాన్స్) జయరాజ్ కెన్నడి గత పది సంవత్సరాలుగా కొనసాగుతున్నారని, మూడు సంవత్సరాల క్రితమే పదవీ విరమణ పొందినా ఇంకా అదే స్థానంలో ఉద్యోగ పొడగింపుపై ఉన్నారన్నారు.

నేడే పల్స్ పోలియో

జిల్లా వ్యాప్తంగా 2800 బూత్‌ల ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త: పల్స్ పోలియోకు నగరం సిద్ధమైంది. నేటినుంచి 0-5సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నారు. ఈమేరకు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో 5,06,930మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2800 బూత్‌లను ఏర్పాటు చేయడంతోపాటు 85 ట్రాన్సిట్ పాయింట్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈపోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు మొత్తం 11,200మంది సిబ్బంది పాల్గొంటున్నారని 79ప్రాంతాల్లో మొబైల్ టీంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 3న బూత్‌లలో పోలియో చుక్కలు వేస్తామని 4,5,6 తారీఖులల్లో ఇంటి వద్ద పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు.

వచ్చే ఎన్నికల్లో బిజెపి హ్యాట్రిక్ సాధిస్తుంది: అనుష్యారెడ్డి

కళాకారులతో నృత్యం చేస్తున్న అనుష్యారెడ్డి

సైఫాబాద్, మార్చి 2 ప్రభాతవార్త: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి 400 సీట్లు గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో మేజారిటి సీట్లు సాధిస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, రాష్ట్ర జానపద వృత్తి కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షురాలు డా. జి.అనుష్యారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి మేజారిటి సీట్లు సాధించాలని, ఆకాంక్షిస్తూ కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి చేపట్టిన విజయసంకల్ప యాత్ర విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా శనివారం నారాయణగూడ చౌరస్తా నుంచి బర్కత్‌పుర చౌరస్తా వరకు కళాకారులు, నృత్యాలు, డప్పు వాయిద్యాలు చేస్తూ కిషన్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు.

ప్రమాదకర స్థాయికి ఎయిర్ క్వాలిటీ

అనారోగ్య సమస్యలున్న వారికి మరింత ప్రమాదకరం * ఇండస్ట్రియల్ ఏరియాల్లో అధ్వాన పరిస్థితులు

హైదరాబాద్, మార్చి 2 ప్రభాతవార్త : కాలుష్యం తీవ్రస్థాయికి చేరి వాతావరనంలో ప్రాణవాయువు పడిపోతోంది. నగరంలోఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఆన్ హెల్థి కండీషన్‌ను చూపిస్తోంది. సాధారణంగా ఉండే ఎయిర్ కన్‌స్ట్రక్షన్, ఇండస్ట్రియల్ పొల్యూషన్‌కు పొగమంచు కూడా తోడవడంతో సమస్య మరింత తీవ్రంగా మారింది. ఇలాంటి వాతావరణం జనాల అనారోగ్యంతో ఉన్న వారికి మరింత ప్రమాదకరమని పర్యావరణవేత్తలు పేర్కొంటున్నారు. అస్తమా, ఇతర ఊపిరితిత్తుల సమస్యలు, గుండె జబ్బులు, షుగర్, బీపీ లాంటివి ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఇలాంటి వాతావరణం కారణంగా అరోగ్యంగా ఉన్నవారికి సైతం కొత్త జబ్బులు వచ్చే అవకాశాలున్నాయని హెచ్చరిస్తున్నారు.

మూడు రెట్లు ఎక్కువగా పొల్యూషన్.. మరోవైపు వెహికల్ పొల్యూషన్‌తో ఎయిర్ క్వాలిటీ ఆధ్వాన్నంగా మారుతోంది. ఇండస్ట్రియల్ ఏరియాల్లో ఈ సమస్య అధికంగా ఉంటోంది. 50 నుంచి 100 మధ్యలో ఉండాల్సిన ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ సిటీలోని అనేక ఏరియాల్లో 100 నుంచి 150 మధ్య ఉంది. అన్ హెల్థీ ఎయిర్ క్వాలిటీని చూపిస్తోంది. డబ్ల్యూ హెచ్‌వో సూచించిన ఎయిర్ క్వాలీటీ పీఎం 2.5(కాలుష్య కారకాలు) ప్రమాణాల కంటే సిటీలో 3.1 రేట్ల ఎక్కువగా ఉన్నట్లు హైదరాబాద్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ సైట్‌లో పేర్కొంది. నగరంలోని జీడిమెట్ల, నాచారం, ఉప్పల్, పాశమైలారం, మల్లాపూర్, గడ్డిపోచారం, కుత్బుల్లాపూర్, చర్లపల్లి, గాజులరామారం, బాచుపల్లి, పటాన్‌చెరు వంటి పలుప్రాంతాల్లో ఫార్మసీకి చెందిన బల్క్ డ్రగ్ ఫ్యాక్టరీలు, కెమికల్ ఫ్యాక్టరీల నుంచి వెలువడే కెమికల్స్ కారణంగా ఈ ప్రాంతాల్లో పరస్థితి దారుణంగా ఉంటోంది.

ఫ్యాక్టరీల నుంచి గ్యాస్, పొగ.. ఫ్యాక్టరీల నుంచి వెలువడే గ్యాస్, పొగ కలిసి ఏర్పాటే పొగ, దీంతో పాటు వెహికల్స్ నుంచి వచ్చే పొగ కారణంగా చాలా మంది ఊపిరితిత్తుల సంబంధిత సమస్యల బారిన పడుతున్నారని డాక్టర్లు చెపుతున్నారు. గతంలో పోలిస్తే ప్రస్తుతం ఈ తరహా కేసులు పెరుగుతున్నాయని పేర్కొంటున్నారు. వీటితో పాటు తీవ్రమైన తలనొప్పి, సైనస్, కంటి సమస్యలు, వీక్‌నెస్ వంటి హెల్త్ ఇష్యూస్ వస్తున్నాయని బాధితులు పేర్కొంటున్నారు. ఉదయం చలి..మధ్యాహ్నం ఎండలు నెకలకొన్న నేపథ్యంలో చలి కారణంగా చర్మ సంబంధిత వ్యాధులైన అలర్జీ, వాంతులు వంటి సమస్యలు వస్తున్నాయని అంటున్నారు. ముఖ్యంగా వృద్ధులు శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

వెహికల్స్ ఎక్కువతుండటంతో.. వెహికల్స్ సంఖ్య పెరగడమే పొల్యూషన్‌కు ప్రధాన కారణమని పర్యావరణ వేత్తలు అంటున్నారు. నగరంలో కోటికిపైగా జనాభా ఉండగా,వాహనాల సంఖ్య సుమారు 80లక్షలకు చేరింది. వీటిలో 70 శాతం వరకు టూవీలర్స్ ఉండగా, 10 శాతం కార్లు ఉంటాయని, మిగతావి ఆటోలు ఇతరత్రా వెహికల్స్ అని ట్రాన్స్‌పోర్టు అధికారులు పేర్కొంటున్నారు. ప్రతి ఏడాది బైక్‌ల రిజిస్ట్రేషన్ 15శాతం, కార్ల రిజిస్ట్రేషన్లు 10 శాతం పెరుగుతున్నాయని పేర్కొంటున్నారు. ఈ వెహికల్స్ నుంచి వెలువడే పొగతో గాలిలో కాలుష్య తీవ్రత పెరిగిపోతోంది.

రెసిడెన్షియల్ ఏరియాల్లో చెత్తను తగులపెట్టొద్దు

ఇండస్ట్రియల్ ఏరియాలో వెహిల్స్ పరిశ్రమల నుంచి వెలువడే కెమెకల్ గ్యాస్ వల్ల అక్కడి జనం అనారోగ్యాల బారిన పడుతున్నారు. మరోవైపు జిహెచ్ఎంసి, శివారు ప్రాంతంలోని మున్సిపల్ ఏరియాల్లో చెత్తను కాలుస్తున్నారు. దీనివల్ల కూడా పొల్యూషన్ ఏర్పడుతోంది. ప్రభుత్వం వీటిని దృష్టిలో పెట్టుకొని చర్యలు చేపట్టాలని, పాత వెహికల్స్ కారణంగా రెట్టింపు పొల్యూషన్ అవుతోంది. పాత వెహికిల్స్‌ను తీసేయాలని 2003లో సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ అది ఇంప్లిమెంట్ కావడంలేదని పలువురు పర్యావరణ వేత్తలు పేర్కొంటున్నారు.

ఎంఐఎం పార్టీ విజయం కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలి

ఎంపి అసదుద్దీన్ ఓవైసీ

పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఐఎం అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ

చార్మినార్, మార్చి 2 ప్రభాతవార్త : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎంఐఎం విజయం కోసం పార్టీ నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఏఐఎంఐఎం అధ్యక్షులు,హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. దారుసలాంలోని ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యాలయంలో శనివారం ఆల్ ఇండియా మజ్లిస్ ఎ ఇత్తెహాదుల్ ముస్లిమిన్ (ఏఐఎంఐఎం) పార్టీ 66వ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా జరిగింది. ఎంఐఎం అధ్యక్షులు అసదుద్దీన్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగి పోతున్నదని తెలిపారు. పాతబస్తీ అభివృద్ధి కోసం ఎంఐఎం నిరంతరం పాటు పడుతున్నదని, త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎంఐఎం విజయం కోసం నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన తెలియజేశారు. పాతబస్తీలో మెట్రో రైలు ప్రాజెక్టు ఏర్పాటుకు ఎంఐఎం పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వానికి తమ మద్దతు ఇస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం ప్రధాన కార్యదర్శి సయ్యద్ అహ్మద్ పాషాఖాద్రి,ఎంఐఎం శాసన సభ్యులు మహ్మద్ ముబీన్, అహ్మద్ బిన్ బలాల,మెహరాజ్ హుస్సేన్,మీర్ జుల్ఫికర్ అలీ,కౌసర్ మొహి యుద్దీన్, మాజీద్ హుస్సేన్‌తో పాటు ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఎంఐఎం పార్టీ 66వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ పాతబస్తీలోని పలు ప్రాంతాలు నుంచి ఎంఐఎం నాయకులు,కార్యకర్తలు ర్యాలీగా బయలు దేరి దారుసలాంలోని ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు.

అర్హులైన అభ్యర్థులందరికి న్యాయం జరిగేలా

గురుకుల ఉద్యోగాల నియామకాలు చేపట్టాలి

సైఫాబాద్, మార్చి 2 ప్రభాతవార్త: గురుకుల ఉద్యోగాల్లో జరిగిన అవకతవకలను అరికట్టి అవరోహణ క్రమంలో గురుకుల నియామకాలు చేపట్టాలని, ఉద్యోగాల భర్తీలో మహిళలకు రిజర్వేషన్‌లు యధావిధిగా అమలు చేయాలని వామ పక్ష విద్యార్థి యువజన సంఘాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఆ సంఘాల నాయకులు పి.మహేష్, ఎస్.వి.శ్రీకాంత్, పుట్ట లక్ష్మణ్, అనగంటి వెంకటేష్, నెర్లకంటి శ్రీకాంత్, మల్లేష్ తదితరులు మాట్లాడుతూ గురుకుల ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకత లేకుండా నింపిందని ఆరోపించారు. అవరోహణ క్రమంలో కాకుండా గురుకులాల్లో కిందస్థాయి ఉద్యోగాలను ముందు భర్తీ చేసి ఆ తరువాత పైస్థాయి ఉద్యోగాల నియామకాలు చేపట్టడం దుర్మార్గమన్నారు. గురుకుల బోర్డు విడుదల చేసిన ఫలితాల్లో ఒక్క అభ్యర్థికి 3, 4 ఉద్యోగాలు వచ్చాయని ఆరోపించారు.

ఎర్రకుంట స్థలాన్ని కాపాడాలని కలెక్టర్‌కు వినతి

బండ్లగూడ కార్పోరేషన్‌లోని ఎర్ర కుంట స్థలం కబ్జా కాకుండా ఉండేందుకు చుట్టూ ఫెన్సింగ్ వేయించాలని కలెక్టర్‌ను కోరుతున్న దృశ్యం

నార్సింగి, మార్చి 2 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ ఎర్రకుంట స్థలాన్ని కబ్జా పాలు కాకుండా ఉండేందుకు చుట్టూ ఫెన్సింగ్ వేయించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకకు శనివారం స్థానిక నాయకులు వినతిపత్రం ను అందజేశారు. బిఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, కాలనీ సంఘాల నేతలు కలిసి వెళ్లి ఎర్రకుంట చెరువు కబ్జా విషయమై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఎర్రకుంట స్థలం ఎంత ఉంది? ఇప్పుడెంత మిగిలింది? తేలాలంటే సర్వే చేయించాలని కోరారు. వెంటనే సర్వే చేయించి, హద్దురాళ్లను పాతాలని కోరారు. మిగిలి ఉన్న ఎర్రకుంట స్థలం చుట్టూ పెన్సింగ్ లేక పోవడం వల్లనే చాలా స్థలం కబ్జాపాలైందని, ఇప్పుడు కూడా కొందరు కబ్జాకు యత్నిస్తున్నారని, వెంటనే ఈ విషయంలో చర్యలు తీసుకొని చెరువు కబ్జా కాకుండా చూడా లని కలెక్టర్‌ను కోరినట్లు సురేష్‌గౌడ్ వివరించారు.

వైభవంగా మల్లన్న స్వామి వారి 16వ కళ్యాణోత్సవం వేడుకలు

యూసుఫ్‌గూడ, మార్చి 2, ప్రభాతవార్త : బోరబండ ఎన్ఆర్ఆర్‌పురం సైట్ 2 కాలనీలోని శ్రీశ్రీశ్రీ బ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో మల్లన్న స్వామి వారి 16వ కళ్యాణోత్సవం వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయాన్

మల్కాజ్‌గిరి ఎంపీగా పోటీకి అవకాశం ఇవ్వాలి

దీపాదాస్ మున్షీని కలిసిన సీనియర్ కాంగ్రెస్ నేత డాకారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

మూసాపేట్, మార్చి 2, ప్రభాతవార్త: మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ దీపాదాస్ మున్షీని కలిసి శనివారం విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరుణంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతున్నారు. 40 ఏళ్ళుగా తాను కాంగ్రెస్ పార్టీలో ఎన్.ఎస్.యు.ఐ, యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేశానని దీపాదాస్ మున్షీకి వివరించారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరడంతో దీపాదాస్ మున్షీ సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోందని, ఇందులో భాగంగానే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఆరు హామీలను హామీ ఇచ్చిన నేపథ్యంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని తెలిపారు.

వడ్డెరుల సమగ్రాభివృద్ధికి ఎస్టీ జాబితాలో చేర్చాలి

సిఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేసిన వేముల వెంకటేష్

సైఫాబాద్, మార్చి 2 ప్రభాతవార్త:అన్ని రంగాలలో వెనుకబడి దుర్భరదారిద్ర్య జీవితాన్ని గడుపుతున్న 20 లక్షల మంది వడ్డెరులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కృషి చేయాలని జాతీయ వడ్డెర సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షుడు వేముల వెంకటేష్ ఆధ్వర్యంలో ఒక ప్రతినిధి బృందం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా వేముల వెంకటేష్ మీడియాతో మాట్లాడుతూ వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి పార్లమెంట్‌లో బిల్లు అమలుకు కేంద్ర ప్రభుత్వానికి నివేదికను పంపాలని కోరారు. అలాగే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డెరులకు మైనింగ్‌పై 20 శాతం ఇచ్చిన రిజర్వేషన్‌లను ప్రస్తుతం కూడా అమలు చేయాలని, అలాగే ప్రభుత్వ పనుల్లో 15 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తే బిఆర్‌ఎస్ ప్రభుత్వం దానిని రద్దు చేసి కేవలం ఒకటిన్నర శాతం కేటాయించి తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. సిఎంను కలిసిన వారిలో వెంకటేష్‌తోపాటు సంఘం నాయకులు పిట్ల శ్రీధర్, వల్లెపు శివకుమార్, పిట్ల ఖతల్, బండారు కుమార్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

ముసారంబాగ్ బ్రిడ్జి నిర్మాణంపై అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే

హైదరాబాద్, మార్చి 2 ప్రభాతవార్త: అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శనివారం నాడు జిహెచ్‌ఎంసి ప్రాజెక్టు ఆఫీసర్ ఈఈ శ్రీకిరణ్‌తో కలిసి గోల్నాక కార్యాలయంలో న్యూ దుర్గానగర్, ఓల్డ్ దుర్గానగర్, అంబేద్కర్‌నగర్, ఆలీయా కేఫ్ తదితర బస్తీవాసులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముసారం బాగ్ కొత్త బ్రిడ్జి నిర్మాణం వల్ల కలిగే ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వాటిని పరిష్కారించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఈఈకి సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బస్తీ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విజెఐఎంలో అన్యువల్ ఫెస్ట్ మిలాన్ -24

సాంస్కృతిక కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు

నిజాంపేట్, మార్చి 2, ప్రభాతవార్త : విజ్ఞాన జ్యోతి ఇనిస్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ప్రతి ఏడాది 3 రోజుల పాటు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలలో భాగంగా ఈసారి మిలన్-24 పేరుతో క్రీడలు, బిజినెస్ ప్లాన్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బిజినెస్ ప్లాన్ విభాగంలో నిర్వహించిన పోటీల లో పలు కళాశాలకు చెందిన 13 టీమ్‌లు పాల్గొనగా, వాటిలో భవన్స్ వివేకానంద కాలేజ్‌కి చెందిన విద్యార్థులు ప్రసాద్ విలాస్, యాష్ బో హరా ప్రతీక్, సుమిత్‌శర్మ టీమ్ విజేతలుగా నిలిచి రూ.20.000 ప్రైజ్ మనీ ని అందుకున్నారు. రెండవ స్థానంలో శివశివాని మేనేజ్‌మెంట్ కళాశాలకు చెందిన హర్షిత్, పర్కాడిసింగ్ నిలిచి రూ.10,000 ప్రైజ్ మనీని దక్కించుకున్నారు. ఈ కార్యక్రమానికి జడ్జీలుగా ఎంపరా దిగమ్, ఛీఫ్ ఆఫ్ స్టాఫ్ ఏ.కార్తికేయ, పిప్స్ సంస్థ కె.విప్లవ్‌లు వ్యవహరించారు.క్రీడల్లో పోటీ నిర్వహించగా నగరానికి చెందని 30 కాలేజీ లకు చెందిన 700మంది క్రీడాకారులు, చెస్, క్యారెమ్స్, బాస్కెట్ బాల్, త్రోబాల్, బ్యాడ్మింటెన్, క్రికెట్ పోటీల్లో పాల్గొన్నారు.

భగవన్నామ స్మరణంతో సర్వ పాపాలు హరించుకుపోతాయి

మాజీ ఎంపి, బిజెపి సీనియర్ నేత కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

బండ్లగూడ కార్పోరేషన్‌లోని వెస్టర్న్ కాలనీలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనోత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

నార్సింగి, మార్చి 2 ప్రభాతవార్త : నిత్యం భగవన్నామ సర్మరణం చేయడం వలన సర్వ పాపాలు హరించుకుపోతాయని చేవెళ్ల మాజీ ఎంపి, బిజెపి సీనియర్ నేత కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని వెస్టర్ కాలనీలో జరిగిన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఎక్కడ దైవ నామ జపం జరుగు తుందో? ఎక్కడ దైవ కార్యం నిర్వహించబడుతుందో అక్కడ విజయం తప్పకుండా లభిస్తుందన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ జన్మలోనే పరంధాముడిని చేరుకోవాలంటే ధర్మ మార్గంలో నడుస్తూ, అనుక్షణం హరినామ జపం చేయాలని సూచించారు. కలియుగంలోని కష్టాలను దాటాలంటే హరినామ జపం ఒక్కటే మార్గమన్నారు. అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రతిష్టాపన జరిగినప్పటి నుంచి మనదేశంలో శాంతి, భక్తి, సోదర భావాలు పెరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్.రత్నం, రాజేంద్రనగర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక కార్పోరేటర్ మాలతీ నాగరాజు, బిజెపి అధ్యక్షులు మహేష్ యాదవ్, సీనియర్ నేతలు మల్లారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

దుండిగల్, మార్చి 2 ప్రభాతవార్త: దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేటలోని లిటిల్ మిరాకిల్ స్కూల్, ఇంగ్లీష్ స్కాలర్ స్కూల్ 14వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈవేడుకలకు కౌన్సిలర్ నర్సా రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కౌన్సిలర్ మౌనిక విష్ణువిర్ధన్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలనగావించి ప్రారంభించారు. వేడుకలను పురస్కరించుకొని చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నారులకు పాఠశాల స్థాయి నుండే ఉన్నతమైన విధ్యాబోధనతో పాటు సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులను అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోపై అవగాహన కలిగిస్తున్న ర్యాలీ

పోలియో రహిత సమాజం కోసం కృషి

డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి పిలుపు

సైఫాబాద్, మార్చి 2 ప్రభాతవార్త: జీరో నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు 3వ తేదీన ఆదివారం తప్పని సరిగి వేయించి పోలియో రహిత సమాజం కోసం కృషి చేద్దామని సుల్తాన్‌బజార్‌లోని ప్రభుత్వ రిజీనల్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి పిలుపునిచ్చారు. పోలియో వ్యాధి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు 'పోలియో వైరస్' అనే క్రిమి వల్ల ఒకరి నుంచి మరోకరికి సంక్రమిస్తుందని, ఈ వ్యాధిని సమూలంగా నిర్మూలించడానికి నిరంతరం ప్రభుత్వాలు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడ జరుగుతున్నదని ఆయన వివరించారు. శనివారం పల్స్ పోలియోపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సుల్తాన్ బజార్, చెప్పల్ బజార్ తదితర బస్తీలలో పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ర్యాలీలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మజా, సూపర్‌వైజర్ నర్సుబాయి, ఎఎన్‌ఎం సుహాసిని, ఇందిరా, జయలక్ష్మి, రాధ, సునిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు విశ్వవిద్యాలయ జెఎల్.నర్సింహారావు

యువ పురస్కారానికి దరఖాస్తుల ఆహ్వానం

నాంపల్లి, మార్చి 2 ప్రభాతవార్త : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రంగస్థల కళలశాఖ ప్రతీ సంవత్సరం మార్చి 27న ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని జరుపుకుంటూ దానిలో భాగంగా జె.ఎల్.నర్సింహారావు పేరుమీద యువ పురస్కార ప్రదానోత్సవం జరుపుతుందని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ అన్నారు. నాటక రంగంలో వివిధ విభాగాలు నటన, దర్శకత్వం, మేకప్, లైటింగ్, సెట్స్, ఇతర సాంకేతిక అంశాలలో కృషిచేసిన 35 సంవత్సరాల లోపు యువతీ యువకులు ఈ పురస్కారానికి దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.

ఆకట్టుకున్న సైన్స్ ఫెస్ట్

సైన్స్‌ఫెస్ట్‌లో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

నాచారం, మార్చి 2 ప్రభాతవార్త: పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో యురేకా పేరుతో సైన్స్ ఫెస్ట్‌ను నిర్వహించారు. విధ్యార్థులు ఎంతో ఉత్సాహంగా సైన్స్ ఫెస్ట్‌లో పాల్గొని వివిధ అంశాలపై తమ ప్రతిభను కనబరిచారు. బాచుపల్లి పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ అనురాధా మూర్తి, డైరెక్టర్ సుశీల్ కుమార్‌ల మార్గదర్శకత్వంలో గ్రేడ్ 1 నుంచి గ్రేడ్ 6 వరకు విద్యార్థుల శ్రాస్త్రీయ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. మెటీరియల్ సైన్స్ నుంచి ఖగోళశాస్త్రం వరకు విస్తరించిన అంశాలపై ఈవెంట్ నిర్వహించారు. గాలి, నీటి యొక్క రహస్యాలను లోతుగా పరిశోధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన శాంతి ప్రసంగిస్తూ నేటి యువతలో సృజనాత్మకతకు గల ప్రాముఖ్యతను తెలియజేశారు. వారి లక్ష్యాలను చేరుకోవడానికి వారికి ఎలా చైతన్యవంతం చేయాలి.

భారత దేశ సంస్కృతి, సాంప్రదాయలు చాలా గొప్పవి



హరేక్రిష్ణ నామ్ సంకీర్తనలో పాల్గొన్న భక్తులు

చార్మినార్,మార్చి 2 ప్రభాతవార్త : భారత దేశ సంస్కృతి సంప్రదాయాలు చాలా గొప్పవని తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్ అన్నారు. హైదరాబాద్ హరేక్రిష్ణ నామ్ సంకీర్తన కమిటి ఆధ్వర్యంలో పాతబస్తీ కులీకుతుబ్ షా స్టేడియంలో శని,ఆదివారాలు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న సర్బీజ నిన్ హరేక్రిష్ణ నామ్ సంకీర్తన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం పాతబస్తీలో వైభవంగా శ్రీ హరేక్రిష్ణ నామ్ సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.ఆదివారం ఘాన్సీబజార్ డివిజన్ పరిధిలో ఊరేగింపును జరుపుతున్నామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమిటి ప్రతినిధులు నిమయ్ మల్లిక్,మందిరా నస్కర్, కార్తీక్,జాగో,వికాస్,శంకర్,హేమంత్ పాల్గొన్నారు.

3వ తేదీ నుండి 6వ తేదీ వరకు పల్స్ పోలియో

నిజాంపేట్, మార్చి 2, ప్రభాతవార్త : నిండు జీవితానికి రెండు చుక్కలు. పోలియో మహమ్మారి నుంచి పిల్లలను కాపాడుకునేందుకు ఐదేళ్ళలోపు చిన్నారులకు తల్లిదండ్రులు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని మున్సిపల్ కమీషనర్ పి.రామకృష్ణారావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 3వ తేదీ నుండి 6వ తేదీ వరకు ఉదయం 9:00 గంటలకు నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని వివిధ సెంటర్ల లో పల్స్ పోలియో బూత్ ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు.

గండిపేట మండలం మంచిరేవుల గ్రామం నుంచి శ్రీశైల పుణ్యక్షేత్రానికి బయలుదేరి వెళ్లిన శివ స్వాములు సురేష్, శివ, నాగేష్, రమేష్, చంద్ర కుమార్‌లు

దేశం గర్వించదగ్గ గొప్ప నాయకులు పివి

మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని.

బేగంపేట మార్చి 2,ప్రభాతవార్త : దేశం గర్వించ దగ్గ గొప్ప నాయకులు మాజీ ప్రధాని పీ.వీ.నర్సింహారావు అని మాజీ మంత్రి సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.బేగంపేట బ్రాహ్మణవాడీ లైన్ నెంబర్ 9లోని స్వామి రామానంద తీర్థ మెమోరియల్ కమిటీలో పీ.వీ.నరసింహారావుకు భారత ప్రభుత్వం ,,భారత రత్న ;ప్రకటించిన సందర్భంగా ఎమ్మెల్సీ సురభి వాణీదేవి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈకార్యక్రమానికి మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ముందుగా స్వామి రామానంద తీర్థ ప్రాంగణం లోని పీ.వీ. విగ్రహానికి ఆయన పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పీ.వీ.నర్సింహారావు ఫోటో ప్రదర్శనను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీ.వీ.కి భారత రత్న ప్రకటించిన ప్రధాని మోదీకి,కేంద్ర ప్రభుత్వానికి తలసాని కృతజ్ఞతలు తెలియజేసారు.దేశానికి చేసిన సేవలకు గుర్తింపుకు లభించిన గౌరవం భారత రత్న అని పేర్కొన్నారు.మంత్రి గా,ముఖ్యమంత్రిగా, ప్రధానిగా ఎంతో విశేషమైన సేవలు అందించారని,గుర్తు చేసారు.ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వచ్చిన ఘనత కూడా పీ.వీ.కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీ.వీ. బంధువులు, కుమారుడు పీ.వీ.ప్రభాకర్‌రావు, తెలంగాణ ప్రభుత్వ మాజీ సలహా దారుడు వేణుగోపాలచారి గ్రంధాలయ సంస్థ మాజీ ఛైర్మన్ ఆయాచితం శ్రీధర్,కార్పోరేటర్ మహేశ్వరి,బీఆర్ఎస్ నాయకులు ఖశ్రీనివాస్‌గౌడ్,శ్రీహరి,శేఖర్,ఆరీఫ్ పాల్గొన్నారు.

స్వామి రామానందతీర్థలో పీ.వీ.నర్సింహారావు విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే తలసాని,పీ.వీ.తనయ ఎమ్మెల్సీ సురభి వాణీదేవి,పీ.వీ.ప్రభాకర్‌రావు

తెలుగుభాష నేర్చుకునేందుకు ఉపయుక్తంగా బొమ్మాబొమ్మా నీపేరేమి సంపుటి

రాష్ట్ర విద్యాశాఖ మోడల్‌స్కూల్ సంయుక్త డైరెక్టర్ పి.సరోజినీదేవి

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సరోజినీదేవి, బ్నిం, చొక్కాపు, శ్రీధర్

రవీంద్రభారతి, మార్చి 2 ప్రభాతవార్త : తెలుగుభాష నేర్చుకునేందుకు జ్యోతిర్మయి రచించిన బొమ్మా బొమ్మా నీ పేరేమి సంపుటి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ మోడల్ స్కూల్ సంయుక్త సంచాలకురాలు పాలడుగు సరోజినీదేవి అన్నారు. రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో జ్యోతిర్మయి తెలుగు గజల్ అకాడమీ జ్యోట్గా ఆధ్వర్యంలో బ్నిం సభాధ్యక్షతన పుస్తకావిష్కరణ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన పి.సరోజినీదేవి జ్యోతిర్మయి మళ్ళ రూపొందించిన బొమ్మాబొమ్మా నీపేరేమి? బొమ్మల వర్ణమాలను ఆవిష్కరించి మాట్లాడుతూ తెలుగు అక్షరాలను పిల్లలు ఆసక్తిగా నేరుకునేందుకు జ్యోతి ప్రయత్నం అభినందనీయమని, ప్రభుత్వం అధికారికంగా గుర్తించాలని కోరారు. చొక్కాపు వెంకటరమణ బొమ్మలు అందంగా పిల్లల్ని ఆకట్టుకునేలా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బిక్కిరకృష్ణ, వసీరా, ఎ.రామకృష్ణ, సమ్మెట ఉమాదేవి, జి.శ్యామల, జె.శ్యామల, అబ్దుల్ వహీద్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీల సంక్షేమ సంఘాల సహకారంతోనే కుత్బుల్లాపూర్‌లో

రాష్ట్రస్థాయి గుర్తింపు: ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ సర్కిల్ వెంకటరామిరెడ్డినగర్ సంక్షేమ సంఘ అధ్యక్షులు సతీష్ ఘట్టోజును శాలువాతో సత్కరిస్తున్న కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, మార్చి 2 ప్రభాతవార్త: సంక్షేమ సంఘాల పూర్తి సహయ, సహకారాలతోనే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొంది చరిత్ర సృష్టించిందని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ వెంకటరామిరెడ్డినగర్ సంక్షేమ సంఘ అధ్యక్షులు సతీష్ ఘట్టోజు ఆధ్వర్యంలో రంగారెడ్డినగర్ డివిజన్ సంక్షేమ సంఘ, నందానగర్ బస్తీ సంక్షేమ సంఘాల డివిజన్ ప్రతినిధులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించేందుకు తోడ్పడ్డ సతీష్‌గట్టోజు, బి.కార్తీక్‌గౌడ్, అభి, శ్రీశైలం, సుమన్, తేజ యాదవ్, రమేశ్‌గౌడ్(రమ్మి), ఆజీత్‌లను అభినందించారు. పుట్టినరోజు జరుపుకుంటున్న సతీష్ ఘట్టోజును శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ ప్రత్యేకంగా అభినందించి షాలువాతో సత్కరించారు. ప్రతిడివిజన్‌లో ప్రజలకు ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చడంతోపాటు భవిషత్ తరాల అవసరాలకు అనుగునంగా అభివృద్ధికార్యక్రమాలను రూపొందించి నిర్వహించినట్లు తెలిపారు.

బీసీలకు అత్యధిక సీట్లు కేటాయించాలని నడ్డాకు వినతి

హైదరాబాద్, మార్చి 2 ప్రభాతవార్త: బీసీలకు అత్యధిక పార్లమెంట్ స్థానాలు కేటాయించాలని బీజేపీ అధినాయకత్వాన్ని ఓబీసీ మోర్చ నేషనల్ మెంబర్ పెరిక సురేష్ కోరారు. ఈ మేరకు ఆయన బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో ఉన్న 17 సీట్లలో 5 రిజర్వ్ స్థానాలు మినహా మిగిలిని 12 సీట్లలో 6 సీట్లు బీసీలకు కేటాయించాలని పేర్కొన్నారు. నల్గొండ పార్లమెంట్ పరిధిలో తమ సామాజికి వర్గం బలమైన వర్గంగా ఉందని ఈ స్థానంలో తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరారు. పార్లమెంట్ స్థానంలో దశాబ్దాలు ఒకే సామాజిక వర్గానికి అడ్డాగా మారిందన్నారు. అన్ని పార్టీలు ఇదే సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో బీజేపీ ఇక్కడ బీసీ అభ్యర్థికి కెటాయిస్తే గెలుపు సులభం అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ నియోజక వర్గంలోనే లక్షా 50వేల మంది పెరిక సామాజిక వర్గం ఉందని గుర్తు చేశారు. తమ సామాజిక వర్గంతో పాటు బీసీ, ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాలు తమకు మద్దతు పలుకుతున్నాయని వివరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పించడం వల్లే ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ అత్యధిక జనాభా కలిగిన బీసీలకు సముచిత స్థానం ఇవ్వాలన్నారు.

పొన్నం ప్రభాకర్ తల్లిని విమర్శించిన బండి సంజయ్‌ను పార్టీ నుంచి బహిష్కరించాలి: గౌడ సంఘం

సైఫాబాద్, మార్చి 2 ప్రభాతవార్త: రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాతృమూర్తిని ఉద్దేశించి పరుష పదాలతో దూషించిన బిజెపి ఎంపి బండి సంజయ్‌ను తక్షణమే బిజెపి అధిష్టాన వర్గం పార్టీ నుంచి బహిష్కరించాలని తెలంగాణ గౌడ సంఘం డిమాండ్ చేసింది. మహిళా లోకం, సభ్యసమాజం తలదించుకునేలా ఆమెపై సంజయ్ వ్యాఖ్యలు చేశారని, ఇలాంటి వ్యక్తులు రాజకీయ నాయకులుగా, ప్రజా ప్రతినిధులుగా ఉండే అర్హత లేదని సంఘం నాయకులు హెచ్చరించారు. శనివారం ఎస్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్ మాట్లాడుతూ నిత్యం దైవనామస్మరణ చేసుకుంటూ ఆలయాలను సందర్శిస్తూ హైందవ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తున్న హిందువు పొన్నం ప్రభాకర్ అన్న విషయాన్ని బండి సంజయ్ మరిచి రాజకీయ లబ్ధి కోసం నకిలీ పాటలు పాడే వ్యక్తి సంజయ్ అని, ఆయన బ్లాక్ మెయిల్, బెదిరింపులు, వసూళ్ళ రాజకీయాలు అందరికి తెలుసునని లక్ష్మణ్‌రావుగౌడ్ ఆరోపించారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు బి.ధనుంజయ్ గౌడ్, రమేష్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, శ్రీధర్, అన్వేష్ పాల్గొన్నారు.

మహంకాళి ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్‌కు సత్కారం

మహంకాళి ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ఉపాశంకర్‌ను సత్కరిస్తున్న నార్త్‌జోన్ ట్రాఫిక్ ఎసీపీ శంకరరాజు

బేగంపేట మార్చి 2,ప్రభాతవార్త : ఇంటర్మీడియట్ పరిక్ష రాసేందుకు తండ్రితో కల్సి వెళుతున్న విధ్యార్థిని బైక్ స్కిడ్ అయి గాయపడిన ఘటనలో ఆ ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్న మహంకాళీ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ఉపాశంకర్ వెంటనే తన వాహనంలో బాలికను సమీపంలోని ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స నిర్వహింపజేసి సకాలంలో ఆమె పరిక్ష రాసేలా విధ్యార్థినిని ఎగ్జామ్ సెంటర్ కు చేర్చారు.ఈ విషయం తెల్సుకున్న నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి.శంకర్‌రాజు బాలికను సకాలంలో ఆస్పత్రికి చేర్చి అనంతరం ఎగ్జామ్ సెంటర్ కు చేర్చడంపై ఇన్స్‌పెక్టర్ ఉపాశంకర్‌ను ఏసీపీ అభినందించారు. ఎవరైనా విధ్యార్థులు పరిక్ష రాసేందుకు వెళుతున్న సమయంలో గాయపడినా, ప్రమాదాల పాలైనా,లిఫ్ట్ అడిగినా వాహనదారులు స్పందించాలని కోరారు. అలాగే పోలీసులు కూడా తమ సహాయ సహకా రాలు అందించాలని సూచించారు.

జీహెచ్‌ఎంసీలో సమస్యలపై మంత్రి పొన్నంను కలిసిన డిప్యూటీ మేయర్

తార్నాక, మార్చి 2 ప్రభాతవార్త: నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్ రెడ్డి జీహెచ్‌ఎంసీలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారం కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను సచివాలయంలో కలిశారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. అనంతరం వారు మంత్రిక

ఫుట్ బాల్ క్రీడాకారులను అభినందిస్తున్న బిజెపి నేత శ్రీగణేష్

క్రీడలు దేహ దారుఢ్యాన్ని పెంపొందిస్తాయి: శ్రీగణేష్

కంటోన్మెంట్,మార్చి 2 ప్రభాతవార్త: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కల్పించడంతో పాటు దేహ దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని కంటోన్మెంట్ బిజెపి ఇన్‌ఛార్జి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం తిరుమలగిరిలోని ఫుట్‌బాల్ గ్రౌండ్‌ల్ యూనిటీస్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుట్‌బాల్ టోర్నమెంట్స్‌ను ఆయన ప్రారంభించారు. 2వ కార్డినల్ ఫుట్‌బాల్ కప్‌ను శ్రీగణేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫుట్‌బాల్ క్రీడాకారులకు ఎల్లప్పుడు తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు రేమాండ్, మైఖేల్, లూయిస్, నరేశ్, కార్తిక్‌లు పాల్గొన్నారు.

అడ్డగుట్ట ప్రజలకు ఎల్లప్పుడు సేవలు అందిస్తా : లింగాని ప్రసన్న

మెరుగై వైద్యానికి రూ.1.50 లక్షల ఎల్ఓసీ పత్రాన్ని అందజేస్తున్న లింగాని ప్రసన్న తదితరులు

అడ్డగుట్ట, మార్చి 2 ప్రభాతవార్త: అడ్డగుట్ట డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు.అడ్డగుట్ట ఏ- సెక్షన్‌కు చెందిన పద్మవతి, గుండె జబ్బుతో బాధపడుతుంది. మెరుగైన వైద్యం కోసం ముఖ్య మంత్రి ఎసహాయ నిధి ద్వారా మంజూరైన రూ.1.50 లక్షల ఎల్ఓసీ మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, రామస్వామి, మహ్మద్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

రంగదాముని చెరువు సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవరం

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 2, ప్రభాతవార్త : రంగదాముని చెరువు సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశించారు. శనివారం అన్ని విభాగాల అధికారులతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రంగదాముని చెరువు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఈ చెరువు అభివృద్ధి కొరకు 19కోట్లు కేటాయించామని చెరువు చుట్టూ ప్రజలకు ఉపయోగపడే విధంగా వాటి ట్రాక్ పార్క్‌తో పాటు విద్యుత్ దీపాలతో సుందరీకరణ చేసేందుకు ప్రణాళిక చేశామని ఇప్పటికే సగం పనులు పూర్తి చేశామన్నారు. అలాగే మిగతా పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాల జారీచేశారు. ఏమైనా ఇబ్బంది ఉంటే తనకు తెలపాలని అంతే కానీ పనుల్లో జాప్యం చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ పగుడాల బాబురావు, హెచ్ఎండిఏ రెవెన్యూ, జిహెచ్ఎంసి, ఇరిగేషన్, టౌన్‌ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

శివరాత్రికి ముస్తాబవుతున్న శివాలయాలు

చార్మినార్, మార్చి 2 ప్రభాతవార్త : పాతబస్తీలోని శివాలయాలు ఈ నెల 8వ తేదీన జరగనున్న శివరాత్రి మహోత్సవాలకు ముస్తాబవుతున్నాయి. చత్రినాక, కిషన్‌బాగ్, లాల్‌దర్వాజ, అలియాబాద్, ఛాన్సీ బజార్‌తో పాటు పలు ప్రాంతాలలోని శివాలయాలను అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు.కాగా చార్మినార్ శ్రీ మహాదేవ్ మందిరంలో అత్యంత వైభవంగా మహా శివరాత్రి మహోత్సవాలను నిర్వహించనున్నామని ఉత్సవాల కన్వీనర్ అజయ్ కుమార్ అగర్వాల్ తెలిపారు. ఎనిమిదివ తేదీన మందిరంలో రుద్రాభిషేకం,మహా హారతి,భక్తులకు రుద్రాక్షలు పంపిణీ తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

ఒ.యూలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.లింబాద్రిని సన్మానిస్తున్న డా.చలమల్ల వెంకటేశ్వర్లు

ఒయూలో ముగిసిన జాతీయ సదస్సు

తార్నాక, మార్చి 2 ప్రభాతవార్త: ఒ.యూలో రెండు రోజులుగా మహాత్మా జ్యోతిబాపూలే పై జరుగుతున్న జాతీయ సదస్సు శనివారం ఘనంగా ముగిసింది. ఒ.యూలోని జ్యోతి బాపూలే పరిశోధనా కేంద్రం నిర్వహించిన మహాత్మా జ్యోతిబా పూలే దృక్పదం, సమకాలీన ఆవశ్యకత జాతీయ సదస్సులో దేశం నలుమూలల నుంచి సుమారు 70 మంది పరిశోధకులు తమ పత్రాలను సమర్పించారని డైరెక్టర్ డా. చలమల్ల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే వివేకానంద



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

నిజాంపేట్, మార్చి 2, ప్రభాతవార్త : నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే కెపి వివేకానంద పేర్కొన్నారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 2వ డివిజన్‌లో దాదాపు రెండు కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు, మంజీరా, పైప్‌లైన్ పనులకు ఎమ్మెల్యే వివేకానంద ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతం నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ నూతన కార్యాలయ భవన నిర్మాణం కోసం 10లక్షల రూపాయలతో చేపట్టనున్న పనులకు ఎమ్మెల్యే వివేకానంద మేయర్ కొలను నీలా గోపాల్‌రెడ్డి, డిప్యూటి మేయర్ ధనరాజ్ యాదవ్‌లతో కలిసి శంకుస్థాప చేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రామకృష్ణారావు, దుందిగల్ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్‌రెడ్డి, కార్పోరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, నిజాంపేట్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శన

నమూనాలను పరిశీలిస్తున్న విద్యాశాఖ అధికారి ఆంజనేయులు

జీడిమెట్ల, మార్చి 2, ప్రభాతవార్త : విద్యార్థుల మేథో సంపత్తికి పాఠశాలలో ఏర్పాటు చేసే విద్య వైజ్ఞానిక ప్రదర్శనలే నిదర్శనాలని కుత్బుల్లాపూర్ మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు తెలిపారు. జగద్గిరిగుట్ట రాజీవ్ గడపలోని సంస్కృతి పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2024ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన నమూనాలను పరిశీలించారు. విద్యార్థులు ఎంతో చక్కగా రూపొందించిన మోడల్స్‌ను ఆయన అభినందించారు. చిన్నప్పటి నుంచే శాస్త్ర విజ్ఞానంపై అవగాహన కల్పించే దిశగా పాఠశాలలు కృషి చేయడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, వైష్ణవి గ్రూప్ పాఠశాలల చైర్మన్ నర్సింహులుగౌడ్, వివిధ పాఠశాలల కరస్పాండెంట్స్ నరేందర్, వినోద్, సంస్కృతి పాఠశాల ప్రిన్సిపల్ గడ్డమీది బాలరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బస్తీ అభివృద్ధిలో పాలు పంచుకున్నా: కేపి విద్యాసాగర్

సికింద్రాబాద్, మార్చి 2 ప్రభాతవార్త: సీతాఫల్‌మండి డివిజన్‌లోని బీదలబస్తీ విశ్వశాంతి యువజన సంఘం ఎన్నికలు నేడు జరుపనున్నారు. ముఖ్యంగా బీదలబస్తీ విశ్వశాంతి యువజన సంఘం అధ్యక్ష పదవికోసం ఈ ఎన్నికలు జరుగున్నారు. ఉదయం పదింటి నుంచి సాయం త్రం ఐదు గంటల వరకు బస్తీ సభ్యులు ఓటుహన్నను వినయోగించుకోన్నారు. బస్తీసంఘం సభ్యత్వం ఉన్నవారు మాత్రమే ఓట్లు వేయాల్సి ఉంటుంది. దాదాపు 6 వందల కుటుంబాలు ఉన్న ఈ బస్తీలో వేల సభ్యులో ప్రజలున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష పదవికోసం పోటీ పడుతున్న కెపీ విద్యాసాగర్ మాట్లాడుతూ బస్తీ అభివృద్ధి కోసం తనతండ్రి ఆహర్నిశలు శ్రమించారని, అనంతరం తాను కూడా బస్తీ అభివృద్ధిలో పాలు పంచుకున్నానని తెలిపారు. డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్‌ల మార్పు, సీసీ రోడ్లకోసం అధికారులు, సికింద్రాబాద్ ఎమ్మెల్యేపై వత్తిడి చేసి వేయించినట్లు తెలిపారు. బీదలబస్తీ పార్కు కబ్జాపాలు కాకుండా అడ్డుకొని వినియోగంలోకి తీసుకువచ్చినట్లు వివరించారు. ఒకరిద్దరు సొంత ప్రయోజనాల కోసం బస్తీసంఘాన్ని వినిగించి దళిత బంధు, బీసీ బంధు, కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ లాంటి పథకాలు ఇప్పిస్తామని బస్తీ గౌరవాన్ని తాకట్టుపెట్టిన వాళ్లు ఇప్పుడు పోటీ పడుతున్నారని తెలిపారు.

వార్త CLASSIFIEDS

CHANGE OF NAME

★ I JAHANGEER BASHA SHEIK F/o MOHAMMAD BASHAAR AYMAN (Given name) and SHEIK (Surname) holding Passport No. U0669083 issued at RIYADH on 13/1/2020 hereby announce to change my minor son's name as BASHAAR AYMAN (Given name) and SHAIK (Surname) for all future purposes.

★ I Rabiya Basri (Given name) D/o Mohammed Basid, R/o 15-7-32/B Ismail Street Ramakrishna Rao Peta Kakinada, East Godavari,533001, Andhra Pradesh, holding Passport No. U0669122 issued at Riyadh on 13/1/2020 hereby announce to change my name as Rabiya Basri (Given name) and Shaik (Surname) for all future purposes.

TO RENT

★ Warehouse / Godown for rent at King Kothi, Hyderabad. Area approx. 1000 square feet. Contact 09848276115 / 07780290520

(Ro.No.52226)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకుసూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

మోండా డివిజన్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న డిసి సమ్మయ్య, కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

మోండా డివిజన్‌లో పెండింగు సమస్యలు పరిష్కరించాలి : కొంతం దీపిక

అడ్డగుట్ట, మార్చి 2 ప్రభాతవార్త: మోండా డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో పెరుకుపోయిన సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని బేగంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య,మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపికలు సూచించారు. శనివారం మోండా డివిజన్‌లోని రెజిమెంటల్ బజార్, మారేడ్‌పల్లి ప్రాంతాల్లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో డిఈ శ్రీనివాస్, శానిటరీ సూపర్ వైజర్ ధనా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కలిసి ఐఎన్‌టియుసి ప్రతినిధులు

బేగంబజార్, మార్చి 2 ప్రభాతవార్త:రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ,హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ప్రభాకర్‌గౌడ్‌ను మున్సిపల్ సహకార మజ్దూర్ యూనియన్ జిహెచ్ఎంసి(ఐఎన్‌టియుసి)మాజీ రాజ్యసభ సభ్యులు జి.సంజీవరెడ్డి సూచనల మేరకు ఆల్ఇండియా (ఐఎన్‌టియుసి)అధ్యక్షులు అదిల్‌షరీఫ్,ప్రధాన కార్యదర్శి వై.నాగన్నగౌడ్,విజయ్ కుమార్‌యాదవ్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు.గ్రేటర్‌హైదరాబాద్‌లో సానిటేషన్ సిబ్బం, ఎస్.ఎఫ్.ఏ,ఎంటామా లజిస్టు,ఔట్ సోర్సింగ్ సిబ్బంది కరోనా కాలంలో తమ ప్రాణాలను తెగించి విధులను నిర్వహించినట్లు చెప్పారు. వారికి నాటి ప్రభుత్వం కనీస వేతనాలను అమలు చేయ లేదన్నారు.

పోచమ్మ దేవాలయం వద్ద మొక్కలు నాటిన నాయకులు

మొక్కలను నాటుతున్న నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్

అఫ్జల్‌గంజ్,మార్చి 2ప్రభాతవార్త: నాంపల్లి బజార్‌ఘాట్ సమీపంలోని ఏడుగుడుల పోచమ్మ దేవాలయం వద్ద నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్ మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ప్రదీప్ అగర్వాల్, ఎం.నరేందర్‌కుమార్ పూల మొక్కలను నాటారు.

గుంతలను పూడ్చారు.. చింతలు తీర్చారు

వరుణ్ మోటార్స్‌వద్ద నాలా ఫుట్‌ఫాత్‌పైన ఏర్పడిన గుంతలు పూడ్చించిన ట్రాఫిక్ పోలీసులు

బేగంపేట మార్చి 2, ప్రభాతవార్త : బేగంపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వరుణ్ మోటార్స్ పక్కనే బేగంపేట ఫ్లై ఓవర్ ప్రారంభం నుంచి గీతాంజలి పాఠశాల వరకు ఫుట్ ఫాత్ డ్యా మేజి అయింది. దీన్ని ఎవరూ పట్టించుకోక పోవడంతో ఉదయం, సాయంత్రం పాఠశాలకు వచ్చే విధ్యార్థినుల తల్లి దండ్రులు, చిన్నారులు వాహన దారులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు.ఇది గుర్తించిన నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ జీ.శంకర్‌రాజు ఇన్స్‌పెక్టర్ పాపయ్య, ఆర్.ఎస్ఐ మధుబాబులకు పై సమస్యను పరిశీలించి గుంతలను వెంటనే పూడ్పించి పాదచారులకు,వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఏసీపీ ఆదేశాల మేరకు ఆయా ప్రాంతాల్లో ఉన్న గుంతలను ట్రాఫిక్ పోలీసులు పూడ్పించారు. దీంతో ఆ మార్గంలో పాదచారులు. వాహనదారులు ప్రయాణం సాఫీగా సాగిపోయేందుకు మార్గం సుగమమైంది.సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులు సమస్యను పట్టించుకోక పోయినా ఏసీపీ శంకరరాజు స్పందించి తమ సిబ్బంది సహకారంతో పూడ్పించడాన్ని ప్రజలు, వాహనదారులు అభినందిస్తున్నారు.

ట్రస్ట్‌బోర్డును రద్దుచేసి ప్రభుత్వమే ఆత్మగౌరవ భవనం నిర్మించాలి

తెలంగాణ ముదిరాజ్ మహాసభ, మన ముదిరాజ్ మహాసభ డిమాండ్

సమావేశంలో అభివాదం చేస్తున్న గుండ్లపల్లి శ్రీను, చొప్పరిశంకర్, జగన్, సంతోష్

హైదరాబాద్, మార్చి 2,ప్రభాతవార్త: కోకాపేట్‌లో ముదిరాజ్ ఆత్మగౌరవ భవన్ కొరకు ప్రభుత్వం కేటాయించిన 5ఎకరాల స్థలాన్ని ఆక్రమించుకోవడానికి అధికార దుర్వినియోగంతో ఏకపక్షంగా చేసిన ముదిరాజ్ డెవలప్‌మెంట్ ట్రస్ట్‌ను రద్దు చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.గుండ్లపల్లి శ్రీనివాస్ ముదిరాజ్, తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డా.చొప్పరి శంకర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్దకులమైన ముదిరాజ్‌లకు కోకాపేట్‌లో 5ఎకరాల స్థలం 5కోట్లు రూపాయలను కేటాయిందన్నారు. కానీ అధికార దుర్వినియోగంతో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న అప్పటి ఎంఎల్‌సి ప్రస్తుత శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డా.బండా ప్రకాశ్ ,తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యవర్గానికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కొంతమంది ఇతర వ్యక్తులతో కలిసి ముదిరాజ్ డెవలప్‌మెంట్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసుకుని ఆభవన నిర్మాణ పనులను ఎటువంటి టెండర్ లేకుండా తనకు కావాల్సిన వ్యక్తులకు కట్టబెట్టడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి అల్లుడు జగన్ ముదిరాజ్, పోలు నరేష్ కుమార్, గొడుగు శ్రీనివాస్, సలేంద్ర శివయ్య, మద్దెల సంతోష్, బొక్క శ్రీనివాస్, సతీష్ సంగాధర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా మాధవిలత కొంపెల్లి

చార్మినార్,మార్చి 2 ప్రభాతవార్త : హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా విరుంచి ఆసుపత్రి చైర్మన్ మాధవి లతను బిజెపి అధిష్టానం ప్రకటించింది. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం టిక్కెట్‌ను పాతబస్తీకి చెందిన పలువురు బిజెపి నాయకులు ఆశించినప్పటికి ఎవరూ ఊహించిన విధంగా పార్టీ అధిష్టానం మాధవి లత పేరును ప్రకటించటం విశేషం.హైదరాబాద్ పాతబస్తీలోని సంతోష్‌నగర్‌లో జన్మించిన మాధవి లత వివాహం జరిగే వరకు పాతబస్తీలో ఉన్నారు. ప్రాథమిక విద్య,ఇంటర్మీడియట్ సంతోష్ నగర్‌లో చదువుకున్నారు.కాగా డిగ్రీ నిజాం కళాశాల,ఎంఎ పొలిటికల్ సైన్సు కోఠి ఉమెన్స్ కళాశాలలో చదివారు.మధవి లతకు కళలు అంటే ఎంతో ఇష్టం.గత కొంత కాలం నుంచి మాధవి లత హైదరాబాద్ పార్లమెంట్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ స్థానాలలో ఆధ్యాత్మిక,సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.కాగా మాధవి లతను హైదరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా పార్టీ అధిష్టానం ప్రకటించటం పట్ల చార్మినార్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ బిజెపి నాయకులు పవన్ మిశ్రతో పాటు పలువురు తమ హర్షం వ్యక్తం చేశారు.

పల్స్ పోలియోను విజయంతం చేయాలి : డాక్టర్ సాయిశంకర్

అడ్డగుట్ట, మార్చి 2 ప్రభాతవార్త: ప్రభుత్వం తలపెట్టిన పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయంతం చేసేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అడ్డగుట్ట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయిశంకర్ తెలిపారు. ఆదివారం నాడు దేశ వ్యాప్తంగా నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమంలో 0 నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలని అడ్డగుట్టలో నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ (GHMC)

నిట్ నం. GHMC/KC/E/1/37/2023-24 తేది: 01.03.2024
పని పేరు: సివిల్ పనులు 3. అంచనా మొత్తం (రూ. లక్షలలో) 110.00. ప్రారంభ తేదీ, సమయం: 02-03-2024 మ॥ 3-00గం॥. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ, సమయం: 11-03-2024 @ మ॥ 3-00గం॥. అధికారి పేరు, చిరునామా, సెల్ నెం: శ్రీ వి. హరిలాల్ EE కాప్రా సర్కిల్-1,GHMC, సెల్:9989930377. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కాప్రా సర్కిల్-1, GHMC.
DIPR.No.11192-PP/CL/Advt/1/2023-24 తేది:02.03.2024

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ (GHMC)
'సీల్డు కొటేషన్‌లు కోరుతూ ప్రకటన'

నం. 02/EE-III(H)/GHMC/2023-24 తేది: 01.03.2024
క్ర.సం.1. పని యొక్క వివరణ : GHMC యొక్క 2BHK ప్రాజెక్ట్‌లకు మరమ్మతులు కొరకు నిర్దేశమైన విద్యుద్దీకరణ, సీటీ సరఫరా, పారుదల పంపులు, మరియు పంప్‌సెట్ మరమ్మతులు హౌజింగ్‌లకు సీల్డు కొటేషన్‌లు కోరబడుతున్నవి. కొటేషన్‌ల స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: ప్రకటన యొక్క విడుదల : 03.03.2024 ఉ.10.30గం. కొటేషన్‌ల దాఖలుకు చివరి తేదీ: 05.03.2024 మ.3.00గం.. సీల్డ్ కవర్ కొటేషన్‌లు తెరవబడు: 05.03.2024 మ.3.30గం. పేరు, చిరునామా, ఆఫీస్ ఫోన్ నం: తదుపరి వివరాలు GHMC వెబ్‌సైట్ http://www.ghmc.gov.in నుండి పొందవచ్చును. మరియు శ్రీ PV. రవీందర్ EE(H-3), GHMC, EE-III, కార్యాలయం, (హౌసింగ్) GHMC, 2వ అంతస్తు, మున్సిపల్ బిల్డింగ్, హరిహర కళాభవన్, సికింద్రాబాద్-500003. మొబైల్ నం. 7995085328. ఇ-మెయిల్ id:ee3housing.ghmc@gmail.com. తదుపరి వివరాలు http://www.ghmc.gov.in వద్ద చూడవచ్చును.
DIPR.No.11209-PP/CL/Advt/1/2023-24 తేది: 02.03.2024 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (హౌసింగ్-3), GHMC.

ఖైరతాబాద్‌లోని మింట్ కంపౌండ్‌లో కార్పొరేట్ కార్యాలయంలో టిఎస్ ఎస్‌పిడిసిఎల్ ఎలక్ట్రిసిటీ ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ తులసి నాగరాణి ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి హాజరైన మంత్రి కొండా సురేఖ

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NEAR NEILOFER HOSPITAL, RED HILLS, HYDERABAD.
DISPUTE NO.280 OF 2023.
Between:-
M/s. Saptavandana Chits & Finances Pvt. Ltd., ...Disputant.
And
Sri.Ninavath Yadilal Naik & Others ....Opponents
1. Sri.N.Yadilal Naik, S/o. N.Bichya, R/o. H.No.5-92, Sai Vihar Nagar, Meerpet, Hyderabad.
2. Sri.V.Shankar Naik, S/o. Saviya Naik, R/o. H.No.18-2-197/77, RNB Colony, Near Railway Station, Hyderabad.
3. Sri.R.Hathiram, S/o. Halia Ramavath, R/o. H.No.G-7, Block No.15, Adarshnagar Colony, Karmanghat, Hyderabad.
4. Sri.Korra Raju, S/o. K.Laxman Naik, R/o.H.No.18-2-197/286, Ravindra Naik Banjara Colony, Near Falaknuma Railway Station, Hyderabad. ....OPPONENTS
Whereas the above named Disputant the above claim petition filed against you, for recovery of Rs.32,320/-. The above claim petition is posted to dated 22-03-2024 for your appearance. You are hereby Notice to appear either in person or through pleader with your defence if any at 11.00 A.M. On the above said date before the Hon'ble Deputy Registrar of Chits, failing which the above said claim petition will be heard and determined exparte.
"BY ORDER"
(ARBITRATOR AND DISTRICT/ DEPUTY REGISTRAR OF CHITS)
A.Lavan Kumar, Advocate,
408, Swapnalok Complex,
S.D.Road, Secunderabad.

IN THE COURT OF THE HON'BLE III ADDL JUNIOR CIVIL JUDGE - CUM - III METROPOLITIAN MAGISTRATE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI
O.S No. 170 Of 2024
Between:
Jalagari Sanjay and another ...Plaintiffs
AND
1. The Tahsildar, Malkajgiri Mandal and
2. All the Concerned ...Defendants
To,
All The concerned ...Defendant No.2
Please take notice that the Plaintiffs have filed the above suit seeking a declaration of legal heirs, there are the legal heirs of Late. Jalagari Yadagiri and Late Jalagari Chandrakala. The suit has been adjourned for appearance on 20.03.2024 at 10:30 Am, during which objections and claims may be filed before the Hon'ble court. It is imperative that you are aware of this notice, failure to appear in person or through counsel, the suit being decided on its merits in your absence.
(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/- G.Varalaxmi (Adv)
O/o 31/B, First Floor, Water Tank Lane, Near Shenoy Nursing Home, East Marredpally, Secunderabad-26.

IN THE COURT OF THE I JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: SECUNDERABAD
O.S. No. 159 OF 2024
BETWEEN:
Smt. S.Subbulakshmi and 3 others ...Plaintiffs
AND
The Tahsildar/MRO & another ...Defendants
To
Deft No 2: All Concerned
The Plaintiff filed the above Suit to declare them as the Legal Heir of Late. Sri. Sivarama Iyer Sundaram, R/o Secunderabad. The suit is now posted to 04/04/2024 for the appearance of the All concerned for any objections for the same at 10.30.AM Please take Notice that if none appear in the above suit on the said date, the same will be decided exparte against you.
\\ By Order of the Court //
Sd/- Sanjay Chilakamarri
Advocate,
No: 15, II Floor,
Srinath Complex,
SD Road, Secunderabad.
Ph: 9848012870

PUBLIC NOTICE
General public is hercby informed that my client, Smt. Sandhya Adlakhiya W/o Youvraj Adlakhiya is intending to purchase House bearing No. 1-8-557 & New H. No. 1-8-21/B/1 admeasuring 253 Sq.yrds consisting of ground + 2 floor on Plot bearing No. 26 in Sy No. 191 located at Kothapet, Uppal Revenue Mandal, L.B Nagar Municipality, R.R District from Smt Singireddy Bharati W/o: B. Papi Reddy R/o L.B Nagar and also paid advance sale consideration. The said property is bounded as follows: NORTH: Plot No. 27, SOUTH : Plot No. 25, EAST: 30ft wide road, WEST: Plot No. 17 Any person's having any claim over the said property or objection to the transaction may contact me with relevant documents in support of their claim within 7 days from the date of this publication. Objections, if any thereafter will be deemed to have been waived and the transaction will be completed.
Rahul Dev. S.
S.Attorney at Law
#1-2-217/16/2/A. St.No.12,
Gaganmahal Domalguda,
Hyderabad Ph: 9948440556

IN THE COURT OF HON'BLE 21st JUNIOR CIVIL JUGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No. 5220 OF 2022
BETWEEN:
Sri Ranbir Singh Bagga ...Plaintiff
AND
Bommerla Naveen Kumar And another .... Defendants
TO
Def No 1
Bommerla Naveen Kumar S/o Sri-.B.Raghunandan,Aged 36 years, Occ: Busines, R/o H.No.15-8-420, Feelkhana, Begam Bazar Hyderabad. Also at:-
C/o. M/s. SANGITHA, D.NO G1, 1302 TO 1304, LAKEVIEW PALACE, BANJARAHILLS, HYDERABAD-500034.
Take notice that plaintiff herein has filed above suit for recovery of arrears of rent of Rs Rs.12,62,372 and interest against you and your partner. That above referred suit stands posted to 12/3/24 for your appearance .As such you are hereby called upon to be present either in person or through your counsel at 10.30 A.M on the above date before the Hon'ble Court, failing which orders will be passed in your absence.
(BY THE ORDER OF THE COURT)
PRAMOD KINHALKAR
ADVOCATE
R/o Flat No 209 Sylvan shelter Gaddinaram Dilsukhnagar HYDERABAD
Mobile No 9246545804

PUBLIC NOTICE
General Public are hereby informed that my client, MANCHUKONDA YADAGIRI, S/o M. LAKKAIAH, aged 61years, Occ : Business, R/o H.No.4-7-292/40, Plot No.40, Sri Padmavathi Col

పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, మార్చి 2 ప్రభాతవార్త: నియోజకవర్గ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులు వెంటనే పూర్తిచేయాలని ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎల్‌బినగర్ ఇంచార్జి జోనల్ కమిషనర్ ముకుందరెడ్డి, ఉప కమిషనర్లు తిప్పర్తి యాదయ్య, జకియా సుల్తానా, సుజాతతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయడంతో పాటు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని తెలిపారు. రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని ఓపెన్ డ్రైన్స్‌లో ఉన్న సీల్ట్ ఇప్పటి నుంచే తొలగించాలన్నారు. ఎస్ఎన్‌డిపీ పనులు సత్వరం పూర్తిచేయాలని ఆదేశించారు. కొత్తగా వచ్చిన డిప్యూటీ కమిషనర్లు ప్రతినిత్యం అధికారులతో సమావేశాలు ఎర్పాటు చేసి ప్రజా సమస్యలు పరిష్కరించాలన్నారు.

కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో రేకుల షెడ్డు నిర్మాణం

రేకుల షెడ్డు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ నల్ల రఘుమారెడ్డి

సైదాబాద్, మార్చి 2 ప్రభాతవార్త: కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో దాతల సహకారంతో నిర్మిస్తున్న రేకుల షెడ్డును పాలక మండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి శనివారం కార్యనిర్వాహణాధికారి ఎం.శ్రీనివాసశర్మతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా రఘుమారెడ్డి మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. దాత కూతాడి ప్రకాష్‌రెడ్డి సహకారంతో రేకుల షెడ్డును నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు బబ్బూరి అనంద్‌గౌడ్, ఛాతిరి మధుసాగర్, మేక సురేందర్‌రెడ్డి, సతీష్‌గౌడ్, చీర తిరుమలేష్, చేగోని సురేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ప్రత్యంగిరా దేవి బ్రహ్మోత్సవాలు

అమ్మవారి పూజలో పాల్గొన్న భక్తులు

ఎల్.బి.నగర్, మార్చి 2 ప్రభాతవార్త: ఆర్కేపురంలోని కుర్తాళం పీఠం ఆది పరాశక్తి శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు గత మూడు రోజులుగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మూడవ రోజైన శనివారం బ్రహ్మోత్సవాలు మూశాయి. ఈ సందర్భంగా దేవాలయం సెక్రెటరీ ముని పల్లె శ్రీనివాస్ మాట్లాడుతూ ఉత్సవాలలో భాగంగా చివరి రోజు అన్నాభిషేకం, పల్లకి సేవ తదితర కార్యక్రమాలను వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణ మధ్య ఘనంగా నిర్వహించామన్నారు. మూడురోజులుగా జరుగుతున్న యాగ మండప దేవత హోమములు, పూర్ణాహుతి, అన్నాభిషేకంలో విశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారని తెలిపారు. వందలకొలది భక్తుల కోలాహలం మధ్య బ్రహ్మాం బృందం వారిచే కోలాట నృత్యాలు, భక్తి పాటలతో అమ్మవారి పల్లకి సేవ తదితర కార్యక్రమాలు నిర్వహించామన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

తార్నాక, మార్చి 2 ప్రభాతవార్త: ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు వంగాల వెంకన్న,సల్ల నరేష్, బోగజగదీష్, శివసేనా రెడ్డిల ఆధ్వర్యంలో శనివారం ఓ.యూలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిశేకం చేశారు. ప్రభుత్వం 11,062 టీచర్ పోస్టులను భర్తీకి నోటిఫికేషన్ విడుధల చేయడం ఊరటనిచ్చే అంశం అని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కొలువుల జాతర ఏర్పడిందని నాయకులు పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగులకు నిరాశే మిగిల్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ ఆద్వర్యంలోనే అసలు సిసలైన ప్రభుత్వం వచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో ఉద్యోగాల భర్తీపై సీఎం సీరియస్‌గా తీసుకొని భర్తీకి సానుకూలంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలు కాపాడడమే పోలీసుల కర్తవ్యం : ఇన్‌స్పెక్టర్ సైదులు

మలక్‌పేట, మార్చి 2 ప్రభాతవార్త: శాంతిభద్రతలు కాపాడడమే పోలీసుల కర్తవ్యమని చాదర్‌ఘాట్ నూతన ఇన్‌స్పెక్టర్ సైదులు పేర్కొన్నారు. చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్‌గా బాద్యతలు చేపట్టిన సైదులును మలక్‌పేట పీస్ కమిటీ సభ్యులు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, చౌకి రవికుమార్, జఫర్ ఇక్బాల్, మహ్మద్ గౌస్, అస్లాం ఖురేషి తదితరులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ సైదులు మాట్లాడుతూ పోలీసులు, ప్రజలకు మధ్య వారధిగా పీస్ కమిటీ సభ్యులు నిలుస్తారని, శాంతిభద్రతలను పరిరక్షించడంలో పోలీసులకు పీస్ కమిటీ సభ్యులు అన్ని విధాలుగా సహకరించాలన్నారు.

సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థుల్లో ప్రతిభ

సైన్స్ ఫెయిర్‌లో రూపొందించిన ఆవిష్కరణలతో చిన్నారులు..

నేరెడ్‌మెట్, మార్చి 2 ప్రభాతవార్త: చిన్నతనం నుండే విద్యార్థులు విద్యపై మక్కువతో చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ప్రొబెల్ గార్డన్ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగియున్న ప్రతిభను వెలికితీసేందుకు సైన్స్ ఫెయిర్‌లు ఎంతగానో దోహదపడతాయన్నారు. దానివల్ల వారిలో ఉన్న సృజనాత్మకతను గుర్తించవచ్చన్నారు. తదా ్వర వారికి ఏ రంగాల్లో నైపుణ్యం ఉందో తెలుసుకోవడం సులువుగా మారుతుందన్నారు. తమ పాఠశాలలో చదువుతో పాటు క్రీడా, సైన్స్ రంగాల్లో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మొదటి తరగతి చదువుతున్న దివ్యాంక యాదవ్ చేసిన ప్రాజెక్టు అందరిని ఆకట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిపాదిత బ్రిడ్జి నమూనాల్లో మార్పులు చేయండి : ఎమ్మెల్యే బలాల

అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బలాల

మలక్‌పేట, మార్చి 2 ప్రభాతవార్త: మూసారాంబాగ్ మూసీ నది వద్ద నిర్మించనున్న హై లెవల్ ప్రతిపాదిత బ్రిడ్జి మూలంగా రోడ్డు ఇరువైపులా సంబంధిత అధికారులు చేసిన మార్కింగ్ వల్ల ఆస్తులు కోల్పోవాల్సి జరుగుతుందని తమ సమస్యలను పరిష్కరించాలని పలువురుబాధితులు కొద్దిరోజులక్రితం ఎమ్మెల్యే బలాల దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే బాధితులు, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన సంబంధిత అధికారులతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణమూలంగా స్థానిక ప్రజలు ఆస్తి ఎక్కువ కోల్పోకుండా నమూనాలో మార్పులు చేపట్టాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనుకుల రవీందర్‌రెడ్డి, రాజశేఖర్, ధనుంజయ, నిరంజన్ సాగర్, అశోక్, దశరథ్, రవీందర్, ప్రకాష్, హమీద్ అన్సారి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రంగనాయకుల కాలనీ అభివృద్ధికి సహకారం అందిస్తా : మేయర్ పారిజాత

మేయర్ పారిజాతను సన్మానిస్తున్న రంగనాయకుల కాలనీవాసులు

సరూర్‌నగర్, మార్చి 2 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని మామిడిపల్లి రంగనాయకుల కాలనీ అభివృద్ధికి సహకరిస్తామని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. కార్పొరేషన్ 12వ డివిజన్ పరిధి కిందకు వచ్చే ఈ కాలనీలో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను శనివారం ఆమె స్థానిక కార్పొరేటర్ యాతం పవన్‌కుమార్ యాదవ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణం జరగడం పట్ల హర్షం వ్యక్తం చేసిన స్థానిక కాలనీవాసులు మేయర్‌ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రంగనాయకుల కాలనీలో ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాలను కల్పించడానికి తోడ్పాటునందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్‌గౌడ్, అష్టల్, మహమ్మద్, రాముగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల స్థాయి క్రికెట్ పోటీల్లో లార్డ్స్ క్రికెట్ జట్టు విజయం

సరూర్‌నగర్, మార్చి 2 ప్రభాతవార్త: శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి మంగళ శాసనములతో నాదర్‌గుల్‌లోని కమ్మగూడలో నిర్వహిస్తున్న విద్యార్థుల క్రీడా పోటీల్లో భాగంగా జరిగిన పాఠశాల స్థాయి క్రికెట్ పోటీల్లో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడకు చెందిన లార్డ్స్ పాఠశాల క్రికెట్ జట్టు విజయం సాధించింది. స్కూల్ క్రికెట్ జట్టు కెప్టెన్ అక్కి ఆశ్రిత సారథ్యంలో జట్టు అన్ని దశల్లో విజయం సాధించి ఫైనల్ పోటీలో హస్తినాపురం భారతీ మహావిద్యాలయ స్కూల్ జట్టును ఓడించి విజేతగా నిలిచింది. ఈ నేపథ్యంలో స్థానిక కమ్మగూడ స్ఫూర్తి కాలేజీలో జరిగిన బహుమతుల ప్రదానోత్సవంలో కాలేజీ సెక్రటరీ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా విజేత జట్టు కెప్టెన్ అక్కి ఆశ్రిత ట్రోఫీని అందుకుంది. ప్రతిష్టాత్మక క్రికెట్ పోటీల్లో లార్డ్స్ జట్టు విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేసిన ట్రస్మా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సిద్దాల బీరప్ప, కోచ్ కిరణ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సరిత, అక్కి ఈశ్వర్‌గౌడ్ తదితరులు హర్షం వ్యక్తం చేసి విజేత జట్టును అభినందించారు.

రెడ్డి కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలి : బద్దూరి వెంకటేశ్వర్‌రెడ్డి

మంత్రి వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న బద్దూరి వెంకటేశ్వర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, మార్చి 2 ప్రభాతవార్త: రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్ ప్రబుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని రెడ్డి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బద్దూరి వెంకటేశ్వర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు, ఈ డబ్ల్యూయస్ పూర్తి స్థాయి అమలు చేయాలని కోరుతూ శనివారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసి రెడ్డి జేఏసీ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బద్దూరి మాట్లాడుతూ గత ప్రబుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని మాట తప్పిందని కాంగ్రెస్ ప్రబుత్వం వెంటనే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసే విధంగా మంత్రి చొరవ తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఆర్థికంగా వెనుకబడిన రెడ్డిల పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఈడబ్ల్యూఎస్‌ను పూర్తిస్థాయిలో అమలు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి సంఘం నాయకులు నవల్గా సత్యనారాయణరెడ్డి, గోపు జైపాల్‌రెడ్డి,ఎన్నేపల్లి లింగారెడ్డి, గంగుల దామోదర్‌రెడ్డి, పోతుల గంగాధర్‌రెడ్డి పాల్గొన్నారు.

సిఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో తెలంగాణలో కొలువుల జాతర షురూ

సరూర్‌నగర్, మార్చి 2 ప్రభాతవార్త: తెలంగాణలో తొలిసారిగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో నిరుద్యోగ యువత జీవితాల్లో వెలుగులు నింపుతున్నదని మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. 11,062 పోస్టులతో మెగా డిఎస్సీ నోటిఫికేషన్ సిఎం విడుదల చేసిన నేపథ్యంలో హర్షం వ్యక్తం చేసిన యూత్ కాంగ్రెస్ శ్రేణులు రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి ఆధ్వర్యంలో గన్‌పార్కు అమరవీరుల స్థూపం వద్ద పాలాభిషేకం నిర్వహించాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్‌అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి అమరవీరులస్థూపాన్ని పాలతో అభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో విడుదలైన డిఎస్సీ నోటిఫికేషన్ చాలా సంవత్సరాల తర్వాత మళ్ళీ కాంగ్రెస్ పాలనలోనే విడుదల కావడం కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరుద్యోగుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని నిరూపిస్తున్నదని తెలిపారు. తెలంగాణలో కొలువుర జాతర చేసి చూపెడుతామని ప్రకటించిన కాంగ్రెస్ చేతల్లో నిజం చేస్తున్నదని రాఘవేందర్‌రెడ్డి పేర్కొన్నారు.

కాంగ్రెస్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి

విలేకరుల సమావేశంలో పాల్గొన్న చైర్‌పర్సన్ అనురాధ తదితరులు

తుర్కయంజాల్, మార్చి 2 ప్రభాతవార్త: తుర్కయంజాల్ మున్సిపాలిటిలో గత నెలరోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. పురపాలిక వైస్ చైర్ పర్సన్ పై కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోనుంది. అవిశ్వాస తీర్మానం నేపథ్యంలో ఈనెల 5న జరగనున్న ప్రత్యేక సమావేశానికి కాంగ్రెస్ కౌన్సిలర్లందరూ గౌర్హాజరు కానున్నట్లు మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రాంరెడ్డి ప్రకటించారు. తొర్రూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లతో కలిసి చైర్‌పర్సన్ అనురాధ మాట్లాడారు. మంగళవారం జరిగే సమావేశానికి తమ కౌన్సిలర్లు ఎవరూ హాజరుకాబోరని ప్రకటించారు. అభివృద్ధికే తాము ప్రాధాన్యమిస్తున్నామని, తామంతా అన్నదమ్ముళ్లలా కలిసిమెలిసి ముందుకుసాగుతామని ప్రకటించారు. తామంతా సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో తుర్కయంజాల్ మున్సిపాలిటికి అధిక నిదులు వచ్చేలా కృషి చేస్తామమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితాధన్‌రాజ్‌గౌడ్, ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, టిపీపీపీ సబ్యులు కొత్తకుర్మ శివకుమార్, పీసీసీ సబ్యులు, కౌన్సిలర్ కాకుమాను సునీల్, కౌన్సిలర్లు కంబాలపల్లి ధన్‌రాజ్, బండారి బాలరాజు, నారని కవితాశేఖర్‌గౌడ్, నాయకులు కుంట గోపాల్‌రెడ్డి, మేతరి దర్శన్, గుండా ధన్‌రాజ్, బొక్క వంశీధర్‌రెడ్డి, మహ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

మిలినీయం హైస్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శన

సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శనలను తిలకిస్తున్న చైర్మన్ రఘుబాబు తదితరులు

వనస్థలిపురం, మార్చి 2 ప్రభాతవార్త: విద్యార్థులలో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని మిలీనియం హైస్కూల్ చైర్మన్ ఎంవివి రఘుబాబు పేర్కొన్నారు. హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని రాజప్పనగర్‌లో శనివారం క్రియేషన్ ఆఫ్ సైన్స్ పేరుతో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన చంద్రయాన్-3, మ్యాథ్స్ పార్కు, సోలార్ ప్లానెట్, బాల రామమందిరం మోడల్, అంతరించిపోతున్న తోలుబొమ్మలాట తదితర అంశాలను చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యార్థులు సైతం తమ ప్రతిభను కనబర్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సూర్యకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తార్నాకలో గృహజ్యోతి పథకం లబ్దిదారులకు జీరో బిల్లులను ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు

గృహజ్యోతి ద్వార లబ్దిపొందిన వారికి జీరో బిల్లులను ఇస్తున్న ఆదం సంతోష్

తార్నాక, మార్చి 2 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిమేరకు గృహజ్యోతి పథకం ద్వార లబ్దిపొందిన వారికి శనివారం కాంగ్రెస్ నాయకులు లబ్దిదారులకు జీరో బిల్లులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నియోజక వర్గం కంటెస్టడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్‌కుమార్ గృహజ్యోతి పథకం ద్వార లబ్దిపొందబొతున్న వారిని అభినందించారు. ఇచ్చిన హామిని నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో ఎంపి సీట్లను గెలుస్తుందని ఆదం సంతోష్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ ప్రసిడెంట్ బ్రహ్మాజీ, టీపీసీసీ కార్యదర్శి జీడీ అమర్‌నాథ్ గౌడ్, నాయకులు శైలెందర్, శేఖర్, చిక్రి, చిన్న, లూథర్‌తో పాటు స్థానికులు పాల్గొన్నారు.

చిన్నారులను ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారు

సరూర్‌నగర్, మార్చి 2 ప్రభాతవార్త: చిన్నారులను ప్రోత్సహిస్తే అద్భుతాలను సృష్టిస్తారని మీర్‌పేట్ నారాయణ ఐఐటి ఒలంపియాడ్ పాఠశాల ప్రిన్సిపాల్ బాబ్జి అన్నారు. శనివారం పాఠశాలల ఈ-కిడ్స్ అకాడమిక్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించారు. నారాయణ డిజిఎం గోపాల్‌రెడ్డి, ఎజిఎం రవీంద్రబాబు హాజరైన ఈ ఫెయిర్‌లో ఈ-కిడ్స్ చిన్నారులు బాల రామాయణంపై అద్భుత ప్రదర్శన చేశారు. విద్యార్థులు చేసిన ఈ ప్రదర్శన వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చదువుతో పాటు నారాయణ పాఠశాలలో విద్యార్థులను క్రీడా, సాంస్కృతిక రంగాల్లో తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఆండ్‌డి హెడ్స్ శివరంజని, సునీత, మహేశ్వరి, మీన, కో-ఆర్డినేటర్లు మనోహర్‌రెడ్డి, వాణి, స్వప్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జల్‌పల్లి బాబా ఫకృద్దీన్ దర్గాలో ఉర్సు ఉత్సవాలు

సరూర్‌నగర్, మార్చి 2 ప్రభాతవార్త: బాలాపూర్ మండలంలోని చారిత్రక జల్‌పల్లి బాబా ఫకృద్దీన్ దర్గా 739వ ఉర్సు ఉత్సవాలు ఆదివారం ప్రారంభం కానున్నాయి. రెండు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం జల్‌పల్లి మసీదు నుండి సందల్ (గంధపు చెక్కల) ఊరేగింపు బయలుదేరి మామిడిపల్లిమార్గంలో ఉన్న దర్గాకు చేరుకుంటుంది. అనంతరం ప్రత్యేకప్రార్థనలు,అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. మరుసటి రోజు సోమవారం దర్గాప్రాంగణంలో నాథియ ముషాయిరా కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. చారిత్రక నేపథ్యం ఉన్న ఈ దర్గాలో జరిగే ఉర్సు ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై ప్రార్థనలు చేస్తారని దర్గా ముతావల్లి షా మహమ్మద్ రహీముద్దీన్ షకీల్ వివరించారు.

ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డికి నాయకుల సన్మానం

ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రవీణ్‌రెడ్డి

సైదాబాద్, మార్చి 2 ప్రభాతవార్త: సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న సైదిరెడ్డిని శనివారంనలింగోజిగూడ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్‌నాయకులు ప్రవీణ్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్, నాయకులు రోహిత్, దేవేందర్ రెడ్డి, శ్రీనాథ్, నరేందర్, సయ్యద్ అమీర్, రాకేష్‌గౌడ్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి : మహమూద్ అలీ

మాజీ హోంమంత్రి మహమూద్ అలీని సన్మానిస్తున్న భూమేష్ తదితరులు

మలక్‌పేట, మార్చి 2 ప్రభాతవార్త: బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని మాజీ హోంమంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. అజంపురలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో హైదరాబాద్ నగర వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ కొరుడు భూమేశ్వర్, ఓల్డ్ మలక్‌పేట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కామేష్,నాయకులు పగిళ్ల నర్సింగ్ తదితరులు మహమూద్ అలీ, ఆజాం అలీలకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేసారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లాయఖ్‌అలీ, రవీందర్‌రెడ్డి, సల్మాన్, యాదగిరి, ఎజాస్, బాబురావు, ధర్మరాజు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్‌కు కాలనీవాసుల వినతి

కార్పొరేటర్ సుజాతను కలిసిన భీమానగర్ నూతన కార్యవర్గ సభ్యులు

వనస్థలిపురం, మార్చి 2 ప్రభాతవార్త: హస్తినాపురం భీమానగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించనున్నట్లు హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాతనాయక్ తెలిపారు. కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సబ్యులు కార్పొరేటర్ సుజాతను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన అనంతరం కాలనీలో నెలకొన్నసమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తానని, కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించి అన్ని విధాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. నూతనంగా అభివృద్ధి చెందుతున్న కాలనీలో రోడ్లు త్రాగునీటి డ్రైనేజీ సమస్యలను అంచలంచెలుగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు కే. వెంకటేశ్వర్ రెడ్డి, సభ్యులు జి. శ్రీకాంత్, ఏ .నరేష్, ఎం.కృష్ణ, ఏ.వెంకటేష్‌గౌడ్, ఏ.సత్యనారాయణచారి, భగవాన్‌రెడ్డి, కొండా నాయక్, కిషన్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విధ్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

జ్యోతిని వెలిగించి క్రీడా ఉత్సవ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

నాచారం, మార్చి 2 ప్రభాతవార్త: విధ్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మల్లాపూర్ వెంకటరమణ కాలనీలో శ్రీ చైతన్య ఎడ్యూకేషనల్ సొసైటీ విజ్ఞాన భారతి హైస్కూల్లో క్రీడా ఉత్సవ్‌స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ స్పోర్ట్స్‌మీట్‌లో విజ్ఞాన భారతి, సాయిరాం కాన్వెంట్, శ్రీచైతన్య ఇటెక్నో, శ్రీ చైతన్య ఒలంపియాడ్ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ స్పోర్ట్స్ ఈవెంట్‌కు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని క్రీడాకారులను అభినందించి మాట్లాడుతూ నేటి పోటి ప్రపంచంలో అన్ని రంగాల్లో విధ్యార్థులు రాణించేందుకు కృషి చేయాలని సూచించారు. క్రమశిక్షణతో చదువుకొని స్కూల్స్‌కు, తల్లితండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని సూచించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, ఒ.యూ ప్రొఫెసర్ డా.మధుసూధన్‌రెడ్డి, డిఎస్‌పి ముత్యం రెడ్డి తధితరులతో కలిసి